## పోలింగ్ 48 గంటల ముందు ఎన్నికల నిబంధనలు అమలు




# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 10 , మే 2024 | పేజీలు : 08


## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి
### ఎంఎల్ఎ పద్మవతి



**ప్రజాపక్షం/మోతె :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మవతి అన్నారు. గురువారం పార్ల మెంట్ ఎన్నికల్లో నల్గొండ ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని సిరికొండ, రాయిపహాడ్, అప్పన్నగూడెం, హుస్సేన బాద, మామిళ్ళగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రఘువీర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కోరారు. పదేళ్ళ బిజెపి, బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిసర సంతోష్ రెడ్డి, జడ్పిటిసి పందిళ్ళ పుల్లారావు, ఎంపిపి ఆశ, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డీనేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, నాయకులు గురువారెడ్డి, మధుసూదన్ రెడ్డి, చిన్న వెంకట్ రెడ్డి, అమ్మునాయక్, గోపాల్ పాల్గొన్నారు

# కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** భువగిరి పార్లమెంటు నియోజకవర్గం ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని వెంకిర్యాల, రాఘవపురం, జంపల్లి, బట్టు గూడెం, మగ్దంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే బాధ్యత మాదని గత మూడు నెలల కింద జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీబీనగర్ మండల ప్రజలు భారీ మెజార్టీ ఇచ్చారని అదేవిధంగా భువనగిరి పార్లమెంటు అభ్యర్థికి అంతకంటే ఎక్కువ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని కోరారు. ఎన్నికల అనంతరం పంచాయతీ మండల పరిషత్ ఎన్నికల్లో నిర్వహిస్తామని గత ప్రభుత్వం పేదల కోసం ఒక ఇల్లు కూడా నిర్మించలేదని రాబోవు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదవారికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని ఆయన తెలిపారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేసినప్పుడు ప్రతి గ్రామానికి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అదేవిధంగా ఎంపీ అభ్యర్థిని గెలిపించుకుంటే అధిక నిధులు తెచ్చుకొని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు పంజాల రామాంజనేయులు గౌడ్, గందు వసంత బసవయ్య యాదవ్, గోలి నరేందర్ రెడ్డి, ధరావత్ వాణి వీరు నాయక్, జిట్టా రజిత అమరేందర్, జిల్లా నాయకులు ఫోటోల శ్యామ్ గౌడ్, పింగళి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, ఎంపీపీటం లక్ష్మయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బండారు ఆగమయ్యగౌడ్, గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం





**ప్రజాపక్షం/మోటకొండూర్ :** యాదాద్రి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని కేంద్రంలో ఇండియా కూటమి అధిక సంఖ్యలో పార్లమెంటు స్థానాలు కైవసం చేసుకోని రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు అన్నారు. వారు గురువారం మోటకొండూరు మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవ రెడ్డిలతో కలిసి కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గంలోని 8 మండలాలలో మోటకొండూరు మండలం కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ ఇచ్చిందని,పార్లమెంటు ఎన్నికలలో కూడ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మోటకొండూరు మండలానికి అత్యధిక నిధులు కేటయించి అభివృద్ధి లో ముందుంచుతామని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో 5 గ్యారంటీ పథకాలను అమలు చేసిందని,రైతులకు 2లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ పథకం ఆగష్టు 15వరకు అమలు చేస్తుందని అన్నారు.10 యెండ్ల మోడి పాలనలో బడుగు బలహీన వర్గాల బ్రతుకులు రోడ్లమీద పడ్డాయని,భారత దేశ సంపద మొత్తం కార్పోరేట్ కంపెనీ లకు కట్టబెట్టారని ,బూర నర్సయ్య గౌడ్ 5 యేండ్ల పాలనలో భువనగిరి అభివృద్ధి శూన్యం అని అన్నారు.కే సి ఆర్ కోత్తగా ఏర్పడిన మిగులు తెలంగాణను 7 లక్షల కోట్ల అప్పుల తెలంగాణాగా మార్చాడని యెద్దేవ చేశారు.బి జే పి,బి ఆర్ ఎస్ పార్టీలు రెండు ఒకటే నని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ను తరిమేసినట్లు దేశంలో బి జే పి ని తరిమికోట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోంతం మోహన్ రెడ్డి, పచ్చిమట్ల మదార్ గౌడ్, బాస్కరుని రఘునాథ రాజు,గాదగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు, సిరబోయిన మల్లేష్ యాదవ్, బుగ్గ శ్రీశైలం, వంగపల్లి మహేందర్, తండ రంగయ్య,అనంతుల నవీన్‌రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, నరేందర్ వివిద నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోనే ప్రగతి
### జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** విద్యతోనే ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇటివల పది ఫలితాల్లో 10/10 జిపిఎ సాధించిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అధించడంతో ఉత్తమమైన ఫలితాలు సాధించామన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి నాణ్యమైన విద్యను అందించి ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేసినట్లు తెలిపారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో విధ్యనభ్యసించానని వివరించారు. సూర్యాపేట డివిజన్ పరిధిలో మంచి మార్కులు సాధించిన 193 మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో శాలువాలు, మెమోంటోలతో సన్మానించారు. అనంతరం విద్యార్థుల ఉత్తమ మార్కులు సాధించేలా కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎడి శైలజా, మండలాల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు నకిరేకల్‌కు సిఎం రేవంత్‌రెడ్డి

### హాజరు కానున్నఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే



**ప్రజాపక్షం/చిట్యాల :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలో జరిగే జన జాతర సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేలు హాజరు కానున్నారు. భువనగరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నేటి సాయంత్రం స్థానిక మినీ స్టేడియంలో సాయంత్రం 4 గంటలకు సభను ఏర్పాటు చేశారు. సభా ఏర్పాట్లను గురువారం రోజున శాసనసభ్యులు వేముల వీరేశం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఖర్గేలతో పాటుగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల పార్టీ ఇంఛార్జ్ కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డిలు హాజరు కానున్నారని తెలియజేశారు. పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు జన జాతర సభకు తరలి వచ్చి విజయవంతం చేయాలని వీరేశం కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మ్యానిఫెస్టో సభ్యులు చామల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాత కెసిఆర్...

### నల్లమోదా భాస్కర్‌రావు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కృషి చేసిన అభివృద్ధి ప్రధాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు అన్నారు. 2వ వార్డు తాళ్లగడ్డకు చెందిన 200 మంది మాజీ కౌన్సిలర్ గుడిసె దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి మాట్లాడారు. సకలజనుల సమగ్రాభివృద్ధికి కృషి చేసిన మహానేత కేసీఆర్ అని అన్నారు. రూ.15కోట్లతో తాళ్లగడ్డలో వంద ఫీట్ల రోడ్డు, రూ.2కోట్లతో దోభిఘాట్, రూ.5.50కోట్లతో వైకుంఠ దామం నిర్మించిన ఘనత తమదేనన్నారు. కార్యక్రమంలో నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, ఇలియాస్‌ఖాన్, శ్యాంసుందర్‌రెడ్డి, భీమ్లానాయక్, అయోధ్య, తిరుమలగిరి వజ్రం తదితరులు పాల్గొన్నారు.

## తండాలో దారుణ హత్య



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల పరిధిలోని ఆంగోతు తండాలో బుధవారం రాత్రి ఆంగోతు జగ్య(50) దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంగోతు జగ్య రోజు మాధిరిగానే తన ఇంటి ముందు మంచంపై నిద్రిస్తుండగా రాత్రి సుమారు 11 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మారణాయుధంతో జగ్య తలపై బలంగా కొట్టడంతో తల పగిలి అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. మృతునికి భార్య, నలుగురు కుమర్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుని భార్య బుజ్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ధనుంజయ తెలిపారు. తండాలో అంత్యక్రియల నిమిత్తం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో పోలీసులు బలగాలతో గురువారం బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



**ప్రజాపక్షం/చండూరు :** మండల పరిధిలోని ఇడికుడా గ్రామానికి చెందిన పలువురు బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం ఆ గ్రామ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పంతంగి గిరి గౌడ్ ఆధ్వర్యంలో తరలివెల్లి ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు సునీత నాగరాజు, మాజీ వార్డ్ మెంబర్లు జెట్టి శంకర్, పంతంగి గణేష్, నల్ల బుర్రయ్య,గౌని సాయి, పంతంగి శంకర్, సైదులుకు పార్టీ కండువాలు కప్పికాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# ప్రాణం తీసిన పుట్టిన రోజు వేడుకలు

* మృత్యువులోనూ వీడని స్నేహం
* ఇద్దరికి తీవ్ర గాయాలు
* మృతి చెందిన స్నేహితులది ఒకే గ్రామం



**ప్రజాపక్షం/చింతపల్లి :** చిన్న తనం నుండే కలసి చదువుకుని, పెరిగి పెద్దవారయ్యాక పుట్టిన రోజు వేడుకలను స్నేహితుల మధ్య ఆనందోత్సహాలతో జరుపుకోవాలని కారులో ప్రయాణమయ్యారు నలుగురు స్నేహితులు. అంతలో కాలం కన్నెర్ర చేయడంతో మృత్యు రూపంలో కారు ప్రమాదానికి లోనయి ఇద్దరు మిత్రులు అకాల మరణం చెందిన విషాధకర ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన వట్టికోటి శ్రీకాంత్ (27), శ్రీరామదాసు హరీష్ (25), ఏరుకొండ రాజు, ఎండి వాజిద్ నలుగురు స్నేహితులు. బుధవారం హరీష్ పుట్టిన రోజు కావడంతో స్నేహితులు నలుగురు కారులో వైజాగ్ కాలనీకి బయలు దేరారు. ఈ క్రమంలో నేరడుగొమ్ము మండలం, గుర్రపు తండ మూల మలుపు వద్ద అతి వేగంగా ప్రయాణిస్తున్న వీరి కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టి ఫల్టీలు కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న శ్రీకాంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. హరీష్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆయన తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ హరీష్ గురువారం మృతి చెందాడు. మిగిలిన ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో చింతపల్లి మండల కేంద్రంలో విషాధచాయలలుముకున్నాయి. శ్రీకాంత్, హరీష్ బంధువులు వారి అంత్యక్రియలను గురువారం చింతపల్లిలో నిర్వహించారు. శ్రీకాంత్, హరీష్ ఇద్దరు వారి కుటుంబాలకు ఒక్కరే మగ సంతానం. ఎదిగి వచ్చిన కుమారులు కళ్ళ ముందే చనిపోవడంతో ఆ తల్లిదండ్రుల కంటిశోకం వర్ణనాతీతం. తమను సాకుతారని కలలు కంటే తమ కొడుకులు కాలం చేశారని, ఇక తమకు దిక్కెవరని తల్లిదండ్రులు విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించాయి. చిన్న నాటి నుండి కలసి చదువుకుని, కలసి ఆడుకుని, కలిసే మృత్యు ఒడికి చేరడంతో మృత్యువులోనూ స్నేహం వీడలేదని గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు.

## బిజెపి కబంధహస్తాల నుండి దేశాన్ని విముక్తి చేద్దాం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** బిజెపి కబంధహస్తాల నుండి దేశాన్ని విముక్తి చేద్దామని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు పల్లె వెంకటరెడ్డి, కంబాల శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, శీలం శ్రీనివాస్, జడ శ్రీనివాస్, ఐఎన్‌టియూసి నాయకులు పాశం రామరాజులు అన్నారు.గురువారం సిపిఎం కార్యాలయంలో దుగ్గి బ్రహ్మం అధ్యక్షతన జరిగిన సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మిక, కర్షక, విద్యార్థి వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తానని హామీ ఇచ్చి రద్దు చేయకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసేలా 4 లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిన బిజెపి ప్రభుత్వానికి ఐక్యంగా అన్నివర్గాల ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మామిడి నరసయ్య, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, జక్కుల రమేష్, రేపాకుల మురళి, జక్కుల వెంకటేశ్వర్లు, పంగ వెంకటి, శీలం సాంబయ్య, చిన్నం వీరమల్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/నందికొండ :** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విశ్రాంత ఉద్యోగ సంఘాల నాయకులు గురువారం మాజీమంత్రి జానారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విశ్రాంత ఉద్యో గ సంఘ నాయకులు ఇక్బాల్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ప్రాజెక్టు నిర్మాణ సమయం నుంచి ప్రభుత్వ గృహాలలో నివాసం ఉంటున్న ప్రభుత్వ విశ్రాం త ఉద్యోగులకు 59 జీవో ద్వారా గత ప్రభుత్వం కొంతమందికి మాత్రమే తమ సొంత ఇంటి కలను సాకారం చేసి మిగిలిన వారి విషయంలో అశ్రద్ధ పంపించిందని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు.తాము ప్రాజెక్టు నిర్మాణ సమయం నుంచి ఏళ్ల తరబడి అదే గృహాలలో నివాసముంటున్నా కాని తమకు ఇంకా సొంత ఇంటి కల సహకారం కాలేదని,కొద్ది కాలంగా మాత్రమే ప్రభుత్వ గృహాలలో నివాసం ఉంటున్న వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి హక్కు పత్రాలు అందించారని అన్నారు. దశాబ్దాల కాలంగా గృహాలలో నివాసం ఉంటున్న తమకు గృహాలు సొంతం చేసే విధంగా తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, అదేవిధంగా విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జానారెడ్డి ని కోరడం జరిగిందని ఆయన అన్నారు.అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ఎన్నికలు ముగిసిన వెంటనే తమ సమస్యలన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని మాజీ మంత్రి జానారెడ్డి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## పార్టీ కోసం పని చేసే వారికి సముచిత స్థానం



### రాష్ట్ర పర్యాట అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేసే ప్రతి ఒక్కరికి తగిన సమయంలో సముచిత స్థానం లభిస్తుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పర్యాట అభివృది కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాంమూర్తి యాదవ్, ఆయన సతీమణి మాజీ కౌన్సిలర్ ఊర గాయత్రి, నిమ్మల వెంకన్న, కరుణాకర్, మాలమాహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు వినయ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను మార్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సిఎం రేవంత్ రెడ్డి అమలు చేశారని, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని అయితే అన్ని వర్గాల అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి, నాయకులు గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్లు షఫిఉల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ, ఎడ్ల గంగాభవానివీరమల్లు, మాజీ కౌన్సిలర్ బైరబోయిన శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, తండు శ్రీను, బోళ్ళ కరుణాకర్, నాయకులు దారోజు జానకిరాములు, ముదిరెడ్డి రమణారెడ్డి, సాజిత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్ గెలుపు కోసం మండుటెండలో ప్రచారం



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం మండలంలోని సుంక్షాల తండాలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కెళావతి నగేష్ నాయక్ మండుటెండలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి రఘువీర్ రెడ్డి ని గెలిపించాలని గురువారం ప్రచారం నిర్వహించారు. అనంతరం చల్లని పానీయాలతో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల దాహార్తి తీచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పనిచేసే ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు గురికాకుండా వుండెందుకు ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో కెళావతి తావు నాయక్ ,పాల్తి లాలు నాయక్, కొడావత్ రూప్లా నాయక్, రమావత్ అన్న నాయక్ , దేవ్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.

## బిసి కాలనీలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని బిసి కాలనీలో గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు బిసి కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్ళి కర పత్రాలను పంచి కాలనీ వాసులతో ముచ్చటించి కాంగ్రెస్ మేనీఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కాంగ్రెస్ నల్గొండ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పర్చుకుందామని అన్నారు. ఈప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, అందుగుల ముత్యాలు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, చుండూరు వెంకటేశ్వర్లు, బక్కులయ్య, బొడిగె శంకర్‌గౌడ్, తోటపల్లి వెంకటయ్య, కోట్ల జగదీష్‌పటేల్, ఎలిమినేటి సాయి, పాండునాయక్, టిజేఎస్ కిరణ్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణప్రసవాలను పెంచాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటా చలం అన్నారు.గురువారం స్థానిక ఏరియా హాస్పటల్ నందు జరిగిన సమన్వీయ కమిటీ సమవేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యవిధాన పరిషత్తు ఆసుపత్రులు, ప్రజారోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కలసి సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు కృషి పనిచేయాలని తెలియజేశారు. పల్లె దవాఖానాల్లో, పిహెచ్‌సిల్లో పూర్తిస్థాయి పరీక్షలు నిర్వహించడమే కాక సాధారణ ప్రసవాలు జరిగేందుకు వారికి రక్తహీనత నివారణకు పోషకాహారము, సులభతరమైన వ్యాయామల పట్ల అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వఆసుపత్రిలో కాన్పు జరిగేందుకు పిహెచ్‌సీల్లోని వైద్యులు, సూపర్ వైజర్‌లు,ఆశాలు ప్రోత్సహించాలన్నారు.వైద్యవిధాన పరిషత్తు ఆసుపత్రుల్లో నూటికి నూరుశాతం సాధారణ ప్రసవాలు జరపాలని సమన్వయ కమిటీ సమావేశంలో తెలిపారు.ఆస్పత్రికి వచ్చినటువంటి ప్రతి ఒక్కరికి షుగర్, బీపీ టెస్టులు, మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్, పురుషుల్లో ఓరల్ క్యాన్సర్ సంబంధించిన పరీక్షలను తప్పనిసరిగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వెంకటరమణ,డాక్టర్ జయశ్యాంసుందర్,డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, డాక్టర్ నజియా, ఏరియా హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ కరుణ్ కుమార్, డెమో అంజయ్య, వీరయ్య, ఏరియా హాస్పటల్ వైద్యులు, ప్రాథమిక కేంద్రాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చౌటుప్పల్‌లో ఉత్సాహంగ 2కే రన్




**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ శ్రీగాయిత్రి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు 2కే రన్ ను ప్రారంభించారు. పట్టణ ప్రజలతో కలిసి చైర్మన్ ఉత్సాహంగా పరుగు తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు. డబ్బుకు,మద్యానికి ఓటును అమ్ముకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కళశాల కర్పస్పాడెంట్ సుభాష్‌రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు పాల్గోన్నారు.

# కిరణ్ కుమార్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ప్రజాపక్షం/నూతనకల్ :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేయ్ రెడ్డి కోరారు. గురువారం మండల పరిధిలోని పెద్దనెమిల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతోనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని అన్నారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మస్సాపురం వెంకన్న, నాయకులు యాస జనతారెడ్డి, రేసు రాములు, పాల్గొన్నారు.

# బెటాలియన్ సిబ్బందికి వైద్య పరీక్షలు



**ప్రజాపక్షం/తిరుమలగిరి :** పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించేందుకు అరుణచల్ ప్రదేశ్ నుండి మండలానికి వచ్చిన ఇండియన్ రిజర్వర్ బెటాలియన్ సిబ్బందికి గురువారం ప్రభుత్వ పాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వందన మల్లేల ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌వో మాలోచు బిచ్చు నాయక్, నర్సింహ్మారెడ్డి, పోన్నం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రత్యేక మ్యానిఫెస్టోతో జిల్లాకు లాభం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా రూపొందించిన మ్యానిఫెస్టోతో సూర్యాపేట ప్రాంతానికి ఎంతో లాభదాయకంగా ఉంటుందని టిపిసిసి లీగల్, మానవ హక్కులు, సమాచార హక్కు చట్టం విభాగం సూర్యాపేట జిల్లా చైర్మన్ నూకల సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో న్యాయవాది మారపాక వెంకన్న నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక మ్యానిఫెస్టోతో హైద్రాబాద్ నుండి విజయవాడకు స్పీడ్ రైతు సూర్యాపేట మీదుగా రానుందన్నారు. దీంతో జిల్లా ఎన్ని రంగాతో పాటు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. సుప్రీంకోర్టు బెంచ్‌ని ఇక్కడ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షణీయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాజ్యాంగం పరిరక్షించబడుతుందన్నారు. బిజెపి అధికారంలో వస్తే ఎస్సి, ఎస్టి, బిసి, అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు పోతాయన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో న్యాయవాదులు శ్రీనివాస్ రావు, సీనపల్లి సోమేశ్వర్, గుంటూరు మధు, పోలేబోయిన నర్సయ్య యాదవ్, నరేష్, వెంకన్న, మంగు నాయక్, రంజిత్ కుమార్, నవీన్, ఫరీద్, రమేష్, వెంకటరత్నం, కృష్ణ పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం



**ప్రజాపక్షం/నూతనకల్ :** అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని యడవెల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామా మల్లేష్ యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలుకు సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మభ్యబెట్టి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదన్నారు. ఎంపి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, వైస్ ఎంపిపి జక్కి పరమేష్ గౌడ్, మాజీ జడ్పిటిసి నర్సింగ్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ నాయక్, మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు, ఎంపిటిసి గాడుదుల రజిత లింగరాజు, నాయకులు చూడి లింగారెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జోరుగా ఇంటింటికి ప్రచారం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు జోరుగా ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు.చౌటుప్పల్ మునిసిపాలిటీలోని లక్కారం, తంగడపల్లి,తాళ్ళసింగారం, బంగారిగడ్డ,బిసి కాలని,రాంనగర్,విద్యానగర్ ఎరియాల్లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మునిసిపాలిటీ కాంగ్రెస్ నాయకులను సమన్వయం చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మునిసిపాలిటీ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌లలో భారీ మేజార్టీ ఓట్లు సాధించడమే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నట్టు చైర్మన్ వెన్‌రెడ్డి రాజు చెప్పారు.ఆయా ఎరియాల్లోని ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఉబ్బు వెంకటయ్య, సుర్వి నర్సింహ్మా, సుర్కంటి వెంకట్‌రెడ్డి, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు సైదులు, అరుణబాలకృష్ణ, పోలోజు అనిల్‌చారి, నాయకులు పందుల రాజేష్, యాదయ్య,వెంకటేష్ లు పాల్గోన్నారు.

# ప్రజాప్రభుత్వానికే ప్రజలు పట్టం కడతారు



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** ప్రజా ప్రభుత్వానికే ప్రజలు పట్టం కడతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం వేణు అన్నారు. గురువారం మండలంలోని పొనుగోడు గ్రామంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘువీర్‌రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని విజయం ఖరారు అయిందన్నారు.కాంగ్రెస్ పార్టీ జన రంజకపాలనకు ప్రజలు మద్దతుగా ఉన్నారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన వారికి ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. బిజెపి 400 సీట్లు ఏమోగానీ 40 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. దేశంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అంటే అభివృద్ధి, సంక్షేమం



**ప్రజాపక్షం/మోతె :** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అంటే అభివృద్ధి, సంక్షేమం అని రాష్ట్ర ప్రజలు నమ్ముతారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నామవరం, రాఘవపురంతో పాటు వివిధ గ్రామాల్లో ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరతమైన హామీలు ఇచ్చిన అధికారంలో వచ్చిందన్నారు. నేడు ఆ హామీలు అమలు చేయకుండా మాయమాటలు చెప్తున్నారని చెప్పారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పచ్చిపాల వేణు యాదవ్, ఆరె లింగారెడ్డి, మద్ది మధుసూదన్ రెడ్డి, మిక్కినేని సతీష్, గుగులోతు శంకర్ నాయక్, పిట్టల నగేష్,గంగులు, మూడు కృష్ణ నాయక్, పుల్లయ్య పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని ఓడించాలి



**ప్రజాపక్షం/నూతనకల్ :** మతోన్మాద బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్ చార్జీ ఎల్లెంల యాదగిరి అన్నారు. గురువారం మడంల కేంద్రంలో మండల కార్యదర్శి తోట్ల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో మోదీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్యం చేయాలన్నారు. బిఆర్ఎస్ నేతలు చెప్పే మోసపూరిత మాటలను ఎవ్వరు నమ్మవద్దన్నారు. సిపిఐ బలపరుస్తున్న ఇండియా కూటమి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల రైతు సంఘం అధ్యక్షులు యాణాల వెంకట్ రెడ్డి, నాయకులు మద్దెల రాంమూర్తి, కనుక అశోక్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఎన్ రెడ్డి వర్ధంతి



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** ఎంసిపిఐయూ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపి భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి వర్ధంతిని మండలంలోని ఆయన స్వగ్రామైన కొత్తగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకలకు సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం బిఎన్ రెడ్డి ఎన్నో పోరాటాలు చేసిన మహాయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, నాయకులు యాదగిరిరావు, గోపి, శంకర్ రెడ్డి, పులుసు సత్యం, ఎం వెంకట్ రెడ్డి, వెంకన్న, నర్సింహ్మారావు, విజయమ్మ పాల్గొన్నారు.

# చాలమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగుతర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ప్రజలను కోరారు. గురువారం మండలంలోని తొండ గ్రామంలో కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. దీంతో పాటు ఉపాధి హామీ కూలీలను కలుసుకోని కాంగ్రెస్ పార్టీ ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే కేంద్రంలో కాంగ్రెస్ బలం పెరిగి రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు చెప్పే మాటలకు మోసపోవద్దని, కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ శాతవాహనరావు, గ్రామశాఖ అధ్యక్షులు నాగరాజు, నాయకులు జనార్ధన్, గోపయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులనే గెలిపించండి...



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాష కోరారు.చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సిపిఎం ఇంటింటికి ప్రచారం గురువారం నిర్వహించారు. ప్రజలతో సంబంధం లేని వారు పార్లమెంట్ ఎన్నికల్లో పోటి చేస్తున్నారని అలాంటి వారిని ఓడించాలని అన్నారు. నిత్యం ప్రజల కోసం పని చేస్తున్న సిపిఎం అభ్యర్ధి ఎండి. జహంగీర్‌ను భువనగిరి ఎంపిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందిపాటి మనోహర్, దండ అరుణ్‌కుమార్, కరుణాకర్, పాండు, రాములు, నర్సింహ్మ, సత్తయ్య పాల్గొన్నారు.

# కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా జోరుగా ప్రచారాలు



**ప్రజాపక్షం/ రామన్నపేట :** భువనగిరి ఎంపీ అభ్యర్ధి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ప్రజలను ఓట్లను అభ్యర్ధించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జమీరొద్దిన్, సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహా, మాజీ సర్పంచ్ గోదాసు శిరీషపృద్వీరాజ్, ఎంపీటీసీలు ఎండి.రేహాన్, వనం హర్షిణి చంద్రశేఖర్, జెల్లా వెంకటేశం, ఎండి.అక్రమ్, పల్లపు రవి, మాటి రమేష్, గొలుసుల ప్రసాద్, ఆముద లక్ష్మ ణ్, నాసర్, అబ్రహం కుమార్, మేడి శంకరయ్య, మినుముల సందీప్, బొడ్డు శంకరయర్య, బషీర్, శివ, ధృవ, రిజ్వాన్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ గాజుల నరసయ్య మాజీ ఎంపీటీసీ కోటగిరి ఆంజనేయులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బండి వెంకటేష్ గురువారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో 50 మంది చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల దశరథ, గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య, సిపిఎం నాయకులు ఆంజనేయులు బండి పరమేష్, గవ్వల పాండు, బిక్షపతి, యాదగిరి, సతీష్, మస్తాన్, నర్సింగ్, ఉమేష్, అర్జున్,అజయ్, అంజయ్య, శ్రీను, సిద్ధులు, కిష్టయ్య, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చామల గెలుపు తథ్యం



**ప్రజాపక్షం/ఆలేరు :** సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యమని మాజీ సర్పంచ్ సీత శ్రీహరి మాజీ పాల సెంటర్ చైర్మన్ సైదాపురం సురేష్ అన్నారు. గురువారం ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి 3 లక్షల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నాడని దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కందుల మధు, కాంగ్రెస్ నాయకులు కారే రమేష్, వట్టపు వెంకటేష్, బోడ శ్రీకాంత్, నరేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15లోపు రైతు రుణ మాఫీ పక్కాగా చేస్తుంది

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఆగస్టు 15 లోపు రెండు లక్షల రైతు రుణ మాఫీ కాంగ్రెస్ పార్టీ పక్కాగా అమలు చేస్తుందని భువనగిరి ఆపార్టీ ఎంపి అభ్యర్ధి చామాల కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి డింపుల్ రెడ్డి తెలిపారు. ఆమె శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డితో కలిసి బుధవారం రాత్రి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలోభాగంగా భువనగిరి ఎంపీ అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ పోచంపల్లి పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు భారత లవ కుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ రోడ్ షో నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో తిరిగి ఎంపి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడికెళ్లినా ప్రజల మద్దతు చూస్తుంటే విజయం ఖాయమని స్పష్టమవుతుందనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లోనే ఎన్నికల్లో ప్రకటించిన హామీలను నెరవేర్చి దేశంలో చరిత్ర సృష్టించిందని ఆమె అన్నారు. రైతు, ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ప్రతి ఒక్కరు చేయి గుర్తుకే ఓటు వేసి ఎంపిగా గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పరుగులు పెట్టి తీరుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని విజయాన్ని కట్టబెట్టిన ప్రజలు అదే స్ఫూర్తితో పార్లమెంటు ఎన్నికలలో కూడా ప్రజలంతా ఆశీర్వదించి చామల కిరణ్ కుమార్ రెడ్డిని పార్లమెంటుకు పంపాలని ఎమ్మెల్యే కూతురు కీర్తి రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. 40 ఏళ్ల భువనగిరి చరిత్రను తిరగ రాసిన ఘనత ఇక్కడి ప్రజలందరిదని కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజా సంక్షేమ అభివృద్ధి పార్టీ అని పునరుద్ఘాటించారు ఆమె. ఎంపీగా గెలిపిస్తే కేంద్రం ద్వారా నిధులు సమకూర్చి మునుపెన్నడు చూడని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తాడని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్



మోహన్ రెడ్డి, ఆర్జిపిఆర్ఎస్ జిల్లా కన్వీనర్ గునిగంటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాస్, టౌన్ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, పద్మశాలి వర్కింగ్ కమిటి కన్వీనర్ తడక రమేష్, కౌన్సిలర్స్ భోగ భానుమతి విష్ణు,మోటే రజిత రాజు, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సృజన, అంకం పాండు, సూరేపల్లి రాము, యూత్ టౌన్ ప్రెసిడెంట్ సీత సుధాకర్, జింకల జయసూర్య,కుమార్ ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గౌడ్‌కి బిసీ సంఘం మద్దతు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కి బీసీ సంఘాలు మద్దతు అని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ తెలిపారు. భువనగిరిలో ఎస్‌వి హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బూర నర్సయ్య గౌడ్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 లోక్‌సభ నియోజకవర్గ భువనగిరి పార్లమెంట్ పరిధిలో 60 శాతం పైబడి ఉన్న బీసీలు అన్ని కుల సంఘాలు ఏకతాటి పైకి వచ్చి బడుగు బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం పని చేయాలన్నారు. ఓటు అనే ఆయుధంతో బీసీల సత్తా నిరూపించుకునే సమయం వచ్చిందన్నారు. గతంలో ఎంపిగా పని చేసినా అనుభవం పార్లమెంట్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు బడ్జెట్లో బీసీల వాటా కోసం కొట్లాడే నాయకుడు అన్నారు. భువనగిరిలో బూర దేశంలో బీసీ ప్రధాన మంత్రిని చేసుకుందామన్నారు. ఈ సమావేశంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ సుర్వి శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండబోయిన శంకర్, కొత్తపెల్లి బాలకృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టెం మధు, సంతోష్ కుమార్, నూచి మహేష్,కొడారి వెంకటేష్,పబ్బల ఎలేషా, పూస సాయిరాం, రాపోలు వినయ్, సంజయ్ పాల్గొన్నారు.

# మల్లేష్‌ని గెలిపించాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపి రెడ్డి అన్నారు. గురువారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ప్రచారంలో భాగంగా ఉపాధి కూలీలతో మాట్లాడుతూ క్యామ మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల సెంటర్ చైర్మన్ దారా సురేష్, ప్రధాన కార్యదర్శి మధు, నాయకులు రాజు, ఉపేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వీరవెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామంలో గల కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి గతంలో విరాళం అందజేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్‌ని దేవాలయ కమిటీ, గ్రామ ప్రజలు గ్రామానికి ఆహ్వానించి, స్వామి వారి దర్శనం చేయించి సన్మానించారు. తదనంతరం పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ గ్రామంలోని ప్రజలను మరియు ఉపాధి హామీ కూలీలను కలిసి రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ, మండల ఉపాధ్యక్షులు సైరెడ్డి మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి సోకం రాజశేఖర్ ముదిరాజ్, గ్రామ మాజీ సర్పంచ్ కల్పనా శ్రీనివాస్ చారి, గ్రామ శాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం, నాయకులు మధను జార్జ్, రేగు అంజయ్య, రేపాక రామచంద్రయ్య, నవీన్, భాను గౌడ్, జగదీశ్ గౌడ్, స్వామి గౌడ్, నల్లమాస్ శేఖర్, సోమరాజు రవి గౌడ్, ధనంజి నర్సింహా గౌడ్ పాల్గొన్నారు.

# తారు రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల కేంద్రం నుండి ధర్మారం, లక్ష్మీ దేవికాల్వ గ్రామాల వరకు ఆర్ అండ్ బి రోడ్డు సుమారు 7 కిలోమీటర్లు ఐదారు నెలల నుండి పనులు ముమ్మరంగా సాగి ఓ నెల విరామం తర్వాత గురువారం తారు రోడ్డు పనులు గుత్తెదారులు మొదలు పెట్టారు. ధర్మారం చెరువు అలుగు వచ్చే వద్ద హైలెవల్ బ్రిడ్జి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కల్వర్టులు కొన్ని పూర్తి కాగ ,నాలుగు చోట్ల బాక్స్ కల్వర్టులు నిర్మించాల్సిఉంది.వర్షాకాలం రాక ముందే కల్వర్టులు పూర్తి చేయాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. సుమారు 10 కోట్ల వ్యయంతో ఈరోడ్డుకు నిధులు మంజూరు కాగ , గుత్తెదారులు పటిష్టంగా నిర్మాణం చేస్తున్నారు.

# దేశంలో కాంగ్రెస్తోనే సుస్థిర పాలన



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర పాలన సాధ్యమని, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. గురువారం భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ భువనగిరి మున్సిపల్ పట్టణంలోని వివిధ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలని ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు ప్రజలే ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో ఓట్లతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిపంగా నాగరాజు, ఉడత రమేష్, చల్ల కిషోర్, ఉట్కూరి భరత్ గౌడ్, ఎండి ఇఫ్తాకర్, బట్టు మహేందర్, గోపే శివ, ,భూషపాక బిక్షపతి, పడిగేల రమేష్, సిరిపంగ ఆంజనేయులు, కోళ్ల స్వామి ప్రచారం నిర్వహించారు.

# మల్లేష్ గెలుపుకు ప్రచారం



**ప్రజాపక్షం/రామన్నపేట :** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌యాదవ్ గెలుపుకు మండలంలోని వెల్లంకి గ్రామంలో స్థానిక మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి ఓట్లను అభ్యర్ధించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**ప్రజాపక్షం/ఆలేరు :** భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించినట్లయితే భువనగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని టిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. గురువారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, యాదగిరిగుట్ట జడ్పిటిసి తోటకూర అనురాధ, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట్ల స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్, సీనియర్ నాయకులు రాజబోయిన కొండల్, అంజయ్య, రఘుపతి రెడ్డి, నరేష్, ప్రవీణ్, పరిధి సంతోష్ పాల్గొన్నారు.

# కల్ల బొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**ప్రజాపక్షం/మోటకొండూరు :** అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కళ్ళబొళ్ళి మాటలతో అధికారంలోకి వచ్చి, ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. ఆయన గురువారం మోటకొండూరు మండల కేంద్రంలో మహలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు. 17పార్లమెంట్ స్థానాల్లో 6స్థానాలకు బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత అధినేత కెసిఆర్ కే దక్కుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 80లక్షల మంది మాదిగలు ఉంటే ఒక్కరికి కూడా టికెట్ ఇవ్వలేదని, గౌడ్, గొల్ల కురుమలకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్య బూడిద బిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త గుజ్జ యుగేందర్, మదర్ డైరి చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు బొట్ల యాదగిరి, యమ్.పి.పి పైళ్ళ ఇందిరాసత్యనారాయణ రెడ్డి ,జడ్పీటిసి పల్లా వెంకట్ రెడ్డి, రైతు బంధు చైర్మన్ భూమండ్ల ఐలయ్య, సినీయర్ నాయకులు దూదిపాల రవీందర్ రెడ్డి, సుదగాని రాందాసు గౌడ్ మండల ప్రధాన కార్యదర్శులు సిరిబోయన నర్సింగ్ యాదవ్, ఎగ్గిడి క్రిష్ణ, ఎర్ర మల్లేష్ యాదవ్, మాజీ వైస్.యమ్.పి.పి బాల్ద లింగం , మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, మండల కోఆ



ప్షన్ సభ్యులు యమ్.డి బురాన్, యమ్.పి.టి.సి పన్నాల అంజిరెడ్డి,నాయకులు భూమండ్ల యాదయ్య, భూమండ్ల సుధీర్, వివిధ గ్రామాల యమ్.పి.టి.సిలు, మాజీ సర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, యువజన, విద్యార్థి మరియు సోషల్ మీడియా విభాగాల నాయకులు తదితరలు పాల్గొన్నారు.

## కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గిలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే తెలంగాణా ప్రజలకిచ్చిన హామి మేరకు ఆరు గ్యారంటిల్లో ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూర్ణ ప్రమోద్ కుమార్, నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు అవేస్ చిస్తి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయిన జనాలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా రాష్ట్ర ప్రజల తీరు మారిందని, బీఆర్ఎస్ పై కోపంతో ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మిన ప్రజలు మోసపోయారని తుర్కపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ అన్నారు. భువనగిరి ఎంపీ బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు మద్దతుగా మండలంలోని ధర్మారం,పెద్దతండా, పల్లెపహాడ్ గ్రామాలు, గిరిజన తండాల్లో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెల్లి తిరుగుతూ క్యామ మల్లేష్ కారు గుర్తు పై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల అభిప్రాయం తెలుకుంటే ప్రజలందరూ కాంగ్రెస్ నమ్మి మోసపోయామని ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ భీకు నాయక్, బిఆర్ఎస్ నాయకులు ఏశబోయిన రాజయ్య,గుంటి శ్రీశైలం, రవి, శ్రీకాంత్ ,శ్రీను, సాయి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి నేతన్నలు మద్దతు ఇవ్వాలి

**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి :** పద్మశాలి నేతన్నలను కాంగ్రెస్ పార్టీ తప్పకుండా ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. పద్మశాలి వర్గానికి ఆపన్న హస్తంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పలు నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు.వాటిని యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం సమావేశంలో ఆయన వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం భువనగిరిలో జరిగిన జిల్లా పద్మశాలి సంఘం సమావేశానికి చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి పేదవారికి కూడు, గుడ్డ, నీడ అందాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, అటు సేద్యం చేసి పంట పండించే రైతులతో పాటుగా, మనిషి మానాన్ని కాపాడే బట్టలు నేసే పద్మశాలి లకు కూడా అంతే ప్రాతినిధ్యం ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.అందుకు నిదర్శనమే గత ఎనిమిది నెలలుగా నిలిచిపోయిన త్రిఫ్ట్ పథకం కింద పెండింగ్లో ఉన్న బకాయిలు 50 కోట్లు నిధులు మంజూరు చేయడమే అని అన్నారు. అంతేకాకుండా దీర్ఘ కాలంగా నిలిచిపోయిన సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించి సమాన ప్రతిపాదకత కల్పిస్తామని వివరించారు.పద్మశాలి సమస్యలను పార్లమెంటు లో ప్రస్తావించి పరిష్కరిస్తానని, అదేవిధంగా ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ల దృష్టి కి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.పద్మశాలి నేతన్నలు కాంగ్రెస్ పార్టీ కి మద్దతు తెలిపి హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సంధర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం తరఫున చామలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పద్మశాలి నేతన్నల మద్దతు చామలకే అని అధిక మెజారిటీతో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకుంటామని ఏకగ్రీవంగా తీర్మానం చేసారు. జిల్లా పద్మశాలి సంఘం జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీరాం సత్తయ్య,అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు,వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లందాసు ఆదినారాయణ, ఉపాధ్యక్షులు ఆడెపు శ్రీశైలం, గాడిపల్లి శ్రవణ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు, 17 మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ఆరు మున్సిపాలిటీల పద్మశాలి నేతన్నలు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి గుడి వార్షికోత్సవం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని కొండాపూర్ గ్రామంలో పెద్దమ్మతల్లి గుడి మూడో వార్షికోత్సవం సందర్భంగా గురువారం అమ్మవారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించి, సాయంత్రం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుని ఆధ్వర్యంలో తొట్టెలతో ఊరేగింపుగా వెళ్లి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లింగాల సత్యం, మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, మండలం గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, నాయకులు లింగాల అంజయ్య,బర్ల లచ్చయ్య సింగం అశోక్, కొన్నె పాండు, కొండ శ్రీకాంత్, రావుల అనిల్,రాగుల పాండు, లింగాల నరేష్,డొంకెన శ్రీహరి,కొన్నె కరుణాకర్, పోతరాజు గణేష్, రావుల నర్సింలు,దాసరి పెంటయ్య, రావుల శ్రీనివాస్, హనుమంతు ,గుర్రాల కనకయ్య,రావుల నర్సింహులు, రాగుల ఉపేందర్ ,లింగాల బాలయ్య, జహంగీర్,నరేష్ ,గుర్రాల శంకర్,స్వామి, రావుల కృష్ణ,కిష్టయ్య,నర్సింలు, ఎల్లయ్య ,వెంకటేష్, దాసరి కిష్టయ్య, శివకుమార్, దేవాలయ పారిశుద్ధ కార్మికులు రామమ్మ, శివమ్మ, బాలమ్మ, పోతరాజు జంగమ్మ, యాదమ్మ, గౌరమ్మ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు. మరో మూడు రోజుల్లో జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమకు నచ్చిన పార్టీకి ఓటువేసి ప్రజాస్వామ్య స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన అన్నారు. పోచంపల్లి పీఎస్ పరిది లోని కప్రాయిపల్లి, పిల్లాయిపల్లి గ్రామ పరిదిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, ప్రత్యేక పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలందరూ స్వేచ్ఛగా ఎన్నికల్లో




పాల్గొనేందుకు పూర్తి సహకారాలు ఉంటాయని ప్రజలతో చెప్పారు. హాని కలిగించే సమస్యలూ స్థానిక ఇబ్బందుల ఉంటే తమ దృష్టికి తీసురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఏయస్ఐ శంకర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీను, కానిస్టేబుల్స్ షరీఫ్,రవీందర్,ముత్తయ్య, హోం గార్డ్ వెంకటేష్,స్పెషల్ ఫోర్సెస్ పాల్గొన్నారు.

## గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం

**ప్రజాపక్షం/చందంపేట :** మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో గురువారం నల్గొండ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోరుతూ బిఆర్ఎస్ మండల నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడుస్తున్నా నేటిని ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలని చెబుతూ ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకున్నారని కేసీఆర్‌తోనే రాష్ట్రానికి రక్షణ కలుగుతుందని ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బోయపల్లి శ్రీను, లోక్యనాయక్, శంకర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, సైదులు, దామోదర్, రాఘవేందర్, అంజయ్య, నర్సింహా, భాస్కర్, శివ, శ్రీను, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

### కలెక్టర్ హనుమంతు కె.జెండగే

**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళి పారదర్శకంగా ఉండేలా అన్ని శాఖల అధికారులు సమన్వయం తో విధులను నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. గురువారం ఆయన కలెక్టరేట్ లో విలేఖరుల తో మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఈ నెల 11 వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 13 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు, పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు, జూన్ 4న కౌంటింగ్ పూర్తి అయ్యేంత వరకు జిల్లాలో అన్ని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలు బంద్ ఉంటాయని తెలిపారు. అందుకు అనుగుణంగా ఎక్సైజ్ శాఖ అన్ని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలను బంద్ చేయడం జరుగుతుందని, దీనిని ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 1951 ప్రజా ప్రాతినిధ్యం చట్టం 135 సి సెక్షన్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

## తుర్కపల్లి లో జీరో షాడో



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలకేంద్రంలో గురువారం మిట్ట మధ్యాహ్నం జీరో షాడో ఏర్పడ్డది. జీరో షాడో అనగా మధ్యాహ్నం సమయంలో మనిషి, లేదా జంతువులు నిటారుగా నిలబడ్డప్పుడు ఎలాంటి నీడలు కనిపించవు అని, మధ్యాహ్నం సమయంలో ఒక పాపను నిటారుగా నిలుచో మనగా ఏ పక్కన కూడా షాడో రాలేదని తెలిసింది. ఈ జీరో షాడో ఏడాదిలో రెండు సార్లు వస్తుందని హైదరాబాద్ నక్షత్రశాల ప్రతినిధులు తెలిపారు.

## ఓటర్లకు భరోసా కల్పిస్తూ పోలీసుల కవాతు

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలకు పోలింగు పై అవగాహన కల్పించేందుకే కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినిగించుకోవాలని, ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారికి తగిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు ఏసిపి రమేష్ కుమార్, ఎస్సై తేజం రెడ్డిలు తెలిపారు. ఎలాంటి ఘర్షణలకు పోకుండా ప్రజలు ఎన్నికలు నిర్వహణకు సహకరించాలని తెలిపారు.

## అమిత్ షాకు స్వాగతం పలికిన నరేందర్ నాయక్



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో బిజెపి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపుకై ఏర్పాటుచేసిన బిజెపి జనసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అమిత్ షాకు తుర్కపల్లి మండలవాసి, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బాణోత్ నరేందర్ నాయక్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిత్ షాకు స్వాగతం పలకడం తనకు లభించిన గొప్ప అవకాశం అని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పక్కా అని ధీమా వ్యక్తంచేశారు.

## పోలింగ్ శాతం పెంచేందుకు ఓటర్లను చైతన్యపరచాలి




**ప్రజాపక్షం/కోదాడ** : ఎన్నికల్లో పోలింగ్‌శాతం పెంచేందుకు ఓటర్లను చైతన్యపర్చాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. గురువారం పట్టణంలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సిసిరెడ్డి పాఠశాల ఉండి రంగాధియేటర్ వరకు నిర్వహించిన ద్విచక్రవాహన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా ప్రలోబాలకు లొంగకుండా స్వేచ్ఛగా విని యోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధ మని ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవా లని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. అన్ని శాఖల నుండి ఉద్యోగులు ర్యాలీకి కదం తొక్కారు. ర్యాలీలో తహసీల్దార్ సాయిగౌడ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎంఈవో సలీంషరీఫ్, సిఐ రాము, ఎంపిడివో, పలుశాఖల ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది, రేషన్‌డీలర్లు, గ్యాస్ బాయ్స్ పాల్గొన్నారు.

## రఘువీర్‌రెడ్డి గెలుపుకై కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్** : నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపుకై మండలంలోని లక్కవరం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గురువారం మూడవ రోజు ముమ్మర ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థు లను గెలిపించడం ద్వారా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుంద న్నారు.కాంగ్రెతోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగు తుందన్నారు.ఎంపి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేం దుకు కాంగ్రెస్ కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాల న్నారు.గత పదేళ్ల బిజెపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవయ్యారని విమర్శించారు.పార్లమెంట్ ఎన్ని కల్లో బిజెపికి ప్రజలు ఓటు రూపంలో తగిన గుణపాఠం చెప్పాల న్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చవగాని సైదులుగౌడ్,మాజీ సర్పంచ్ చామకూరి గురుపాదం, ఎంపిటిసి రణపంగు కాశమ్మ,మాజీ వార్డు మెంబర్ మేరుగ రామయ్య, చామ కూరి మధు, నాగార్జునసాగర్, లింగయ్య, జార్జి, శ్రీను, చందర్ రావు,నాగరాజు, సైదులు, వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

## చేనేత రంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

**ప్రజాపక్షం/గట్టుప్పల/చండూరు** : చేనేత రంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వా నికి తగిన బుద్ధి చెప్ప వలసిన అవసరం ఎంతైనా ఉందని చండూరు జడ్పీటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. గురు



వారం ఆయన గట్టుపల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేనేత మిత్ర పేరుతో చేనేత కార్మికులు అందర్నీ ఆదుకుంటే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని ఆరోపించారు. గత పది సంవత్సరాల కాలం నుండి చేనేత కార్మికుల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అన్ని విధాలుగా ఆదుకున్న బిఆర్ఎస్ పార్టీకి, కెసిఆర్ కు అండగా నిలిచి బి ఆర్ఎస్ పార్టీ అభ్య ర్థులను గెలిపించాలని చేనేత కార్మికులను కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జియో ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి చేనేత మిత్ర పథకం పేరుతో నెలకు 3000 రూపాయలు ఇచ్చి తన్నాలను ఆదుకున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని అన్నారు. చేనేత రంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి చేనేత కార్మి కుల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని కర్నాటి వెంకటేశం అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ వారు గీత శ్రీనివాసులు, ఎంపీటీసీ చెరు పల్లి భాస్కర్, శంకర్ రెడ్డి, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్‌ల పేరుతో లక్షల కోట్లు దోచుకున్న కెసిఆర్

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : తెలంగాణలో ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లు దోచుకున్నారు. బిఆర్ఎస్ హాయంలో అభివృద్ధి శూన్యంమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగో పాల్ రెడ్డి విమర్శించారు. చౌటుప్పల్ లోని క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి తన అనుచరులతో రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి విలేకరులతో సమావేశం నిర్వహిం చారు. రాష్ట్రం ఆర్థికంగా సంక్షభంలో ఉన్న కూడ ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డి ప్రజలకిచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని అన్నారు.ఈ ప్రాంతంలో ప్రజలు కొన్ని ఎండ్లుగా అనేక సమస్యలతో ఇబ్బంది పడుతు న్నారని తెలిపారు. బిఆర్ఎస్ ఇన్నేళ్ల పాలనలో అభివృ ద్ధికి బదులు అవినితి,దోపిడి కోనసాగించిందని అన్నారు. బిఆర్ఎస్ పూర్తిగా అవినితిలో మునిగిపో యిందని,పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆ పార్టీ ఉనికి కోల్పోవడం ఖాయమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభి వృద్ధే ధ్యేయంగా పాలన చేస్తుందని తెలిపారు. బిఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరాలని కోరారు.

### నకిరేకల్ ఖర్గే సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలి

నేడు నకిరేకల్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీలకతీతంగా ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కోరారు. ఈ బహిరంగ సభకు ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే తో పాటు సిఎం రెవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఉత్తమ్‌కుమార్ రెడ్డి,మిగతా మంత్రులు హాజరవుతారని తెలిపారు.భువ నగిరి పార్లమెంట్ పరిధిలోని మునుగోడు,భువన గిరి,ఆలేరు,తుంగతుర్తి,నకిరేకల్ నియోజకవర్గాల



ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్ర సేనారెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మునిసి పల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మా,నాయకులు ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, మోగుదాల రమేష్, చింతల సాయిలు,కౌన్సిలర్ కోయ్యడ సైదులు, బండ మీది మల్లేష్ తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**ప్రజాపక్షం/గుండాల** : దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తే ప్రతి పేదకు న్యాయం జరగడమే కాక సంక్షేమ పథకాలు అందడం జరుగుతుందని సిపిఐ మండల కార్యదర్శి అనంతులు రామచంద్రయ్య అన్నారు. సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ప్రజలు అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్‌లో భాగంగా ఆలేరు ఎంఎల్‌ఏ, ప్రభుత్వ విప్ బీర్ల అయి లయ్య, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కు మార్‌రెడ్డితో కలిసి కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్యం కాపాడడానికి, నిరంకుశత్వాన్ని పారదోలడానికి గత పది సంవత్సరా లలో మోడీ ప్రభుత్వం దేశ సంపదను అదాని, అంబాల లకు అప్పన్నంగా అప్పజెప్పి ప్రజలను మోసం చేస్తున్నా రని అన్నారు. దేశంలో మళ్ళీ ప్రజా రాజ్యం తేవడానికి జరగబోయే ఎన్నికలు అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరంచేశారని నిరుద్యోగం పెరిగిందని



అన్నారు. పదేళ్ళ పాలనలో కేసీఆర్ ప్రభుత్వం దళితు లకు మూడెకరాల భూమి, దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీలకు చెరమగీతం పాడారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్ప కుండా నెరవేర్చడం జరుగుతుందని రైతు రుణమాఫీ, పెన్షన్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. జరగ బోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని" అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌ఏ, ప్రభుత్వ విప్ బీర్ల అయి లయ్య, ఎంపి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు యాదగిరిగౌడ్,నాయకులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి ప్రచారంలో సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/వేములపల్లి** : సిపిఐ బలపరిచిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు వేముల పల్లి మండల కేంద్రంలోని టిఫిన్ సెంటర్ యజమానితో పాటు అక్కడికి వచ్చిన కొనుగోలుదారులతో కాంగ్రెస్ పార్టీ ద్వారా జరగబోయే అభివృద్ధిని వివరిస్తూ గత పదే ళ్ళుగా బిజెపి ప్రభుత్వం వ్యవహరించిన తీరును గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలో బిజెపిని గద్దె దించాల్సిన అవసరం గురించి మాట్లా డుతూ దేశంలో ఒకే పౌరసత్వం అంటూ హిందూ ముస్లింల మధ్య తగాదాలు పెట్టి మత రాజకీయాలు చేస్తున్న బిజెపి రైతుల పట్ల దొంగ చట్టాలను తీసుకురావ డంపై సిపిఐ పార్టీ చేసిన పోరాటం ను గురించి వివరిస్తూ బిజెపి అధికారంలోకి వస్తే దేశ ప్రజల భవిష్యత్తు కార్పొ రేట్ కంపెనీలకు అమ్మటమే కాకుండా కుల మత ప్రాంత విభేదాలతో రెచ్చగొడుతూ దేశ ప్రజల చెల్లాచెదురు చేసే అవకాశం ఉందని వివరించారు. సిపిఐ పార్టీ అనునిత్యం ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతుందని దేశ ప్రజలకు అన్యాయం చేయాలని చూసిన ఏ రాజకీయ పార్టీకైనా వ్యతిరేకంగా పోరాడి ప్రజల మనుగడ కోసం నిరంతరం శ్రమిస్తుందని అందుకే నల్గొండ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చేలాగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్య క్షుడు బుంగ వెంకన్న, సీనియర్ నాయకులు సుందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నందికొండ** : ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విశ్రాంత ఉద్యోగ సంఘాల నాయకులు గురువారం మాజీమంత్రి జానారె డ్డిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విశ్రాంత ఉద్యో గ సంఘ నాయకులు ఇక్బాల్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ప్రాజెక్టు నిర్మాణ సమయం నుంచి ప్రభుత్వ గృహాలలో నివాసం ఉంటున్న ప్రభుత్వ విశ్రాం త ఉద్యోగులకు 59 జీవో ద్వారా గత ప్రభుత్వం కొంతమందికి మాత్రమే తమ సొంత ఇంటి కలను సాకారం చేసి మిగిలిన వారి విషయంలో అశ్రద్ధ పంపించిందని ఆయన అన్నారు. తాము ప్రాజెక్టు నిర్మాణ సమయం నుంచి ఏళ్ల తరబడి అదే గృహాలలో నివాసముంటున్నా కాని తమకు ఇంకా సొంత ఇంటి కల సహకారం కాలేదని, కొద్ది కాలంగా మాత్రమే ప్రభు త్వ గృహాలలో నివాసం ఉంటున్న వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి హక్కు పత్రాలు అందించా రని అన్నారు. దశాబ్దాల కాలంగా గృహాలలో నివాసం ఉంటున్న తమకు గృహాలు సొంతం చేసే విధంగా తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, అదేవిధంగా విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరి ష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జానారెడ్డి ని కోరడం జరిగిందని ఆయన అన్నారు.అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ఎన్నికలు ముగిసిన వెంటనే తమ సమస్యలన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని మాజీ మంత్రి జానారెడ్డి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## సిపిఐ డోర్ టు డోర్ ప్రచారం



**ప్రజాపక్షం/ఆలేరు** : ఆలేరు పట్టణంలోని సిపిఐ బలపరిచిన అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యులు చెక్క వెంకటేష్ గురువారం డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, మాటూరి జానమ్మ, ఐలయ్య, పోచమ్మ, నాగమణి, బాలమణి, రవి తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ ప్రవేశం పొందాడు

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం)** : మండల కేంద్రానికి చెందిన మాజీ సైనికుడు లోడి రామ కృష్ణ కుమారుడు లోడి మనీష్ హైదరాబాదు క్రాంతి కీన్



పాఠశాలలో ఐదో తరగతి చదువుతూ ప్రభుత్వ నిర్వహించిన ఆరవ తరగతికి సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షలో పాల్గొని ప్రతిభ కనబరిచి చిత్తూరు జిల్లా లోని కలికిరి సైనిక్ స్కూల్లో ఆరవ తరగతిలో ప్రవేశం పొందారు. సైనిక్ స్కూల్లో ప్రవేశం పొందిన లోడి మనీష్‌ను గ్రామ ప్రజలు, ప్రజా ప్రతి నిధులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/చందంపేట** : మండల కేంద్రంతో పాటు తేల్దేవరపల్లిలో గురువారం ఎంఎల్‌ఏ నేనా వత్ బాలునాయక్ ఆదేశానుసారం నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘు వీర్‌రెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారాన్ని ఎంపిపి పార్వతి, జెడ్పిటిసి బుజ్జిలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, బాలునాయక్, జైపాల్‌రెడ్డి, లక్ష్మ ణ్‌నాయక్, దేవా, రవి, బాబు, శంకర్, లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ నాయకులు

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో పార్లమెంట్ ఎన్నికల ముందు బిఆర్ఎస్‌కు భారీ ఎదురుదెబ్బలు తగలడం ఖాయంగా కనిపిస్తుంది. పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ గూటికి చేరి బిఆర్ఎస్ నాయకత్వానికి షాక్ ఇచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసిసి ఇంచార్జ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. తెలంగాణ ఉద్యమ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈమె కొంత కాలం



బిఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా పనిచేసి తనదైన క్యాడర్‌ను ఏర్పరుచుకున్నారు. ఈమెతో పాటు హుజూర్‌నగర్‌లో ప్రముఖ బిఆర్ఎస్ నాయకులుగా పేరొందిన మాజీ నగర పంచాయతీ చైర్మన్ జక్కుల వెంకయ్య, మాజీ ఎంపిపిలు నర్సింగ్ వెంకటేశ్వర్లుగౌడ్,అన్నెం శౌరెడ్డి, కౌన్సిలర్ జక్కుల వీరయ్య, నాయకులు తండు సాయిరాంగౌడ్, గొల్ల గోపు నవీన్‌యాదవ్, నందిగామ శంభయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ హుజూర్‌నగర్ ఎంఎల్‌ఏగా పనిచేసిన శానంపూడి సైదిరెడ్డి బిజెపి తీర్థం పుచ్చుకుని నల్లగొండ ఎంపిగా పోటీ చేస్తుండటంతో అయోమయంలో ఉన్న బిఆర్ఎస్ హుజూర్‌నగర్ అగ్రనాయకత్వం మొత్తం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్లమెంట్ ఎన్నికల్లో ఈ చేరికలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ సాధించేందుకు తోడ్పడుతాయని రాజకీయ వర్గాల వారు వ్యాఖ్యానిస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గెల్లి అర్చనరవి, ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు యరగాని నాగన్నగౌడ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం

ప్రజాపక్షం/నాంపల్లి : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోరుతూ మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలైన స్త్రీలకు ఉచిత బస్సుప్రయాణం, గృహజ్యోతి, 500లకే గ్యాస్, రైతు భరోసా మొదలగు అభివృద్ధి పథకాల గురించి ఓటర్లకు తెలియపరుస్తూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఏవిరెడ్డి, జిల్లా నాయకులు రఘుపతిరెడ్డి, మాజీ ఎంపిపి పూల వెంకటయ్య, మండల నాయకులు పెద్దిరెడ్డి రాజు, పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆభరణాలు సామాన్యులకు అందుబాటులో ఉండాలి



ప్రజాపక్షం/మిర్యాలగూడ : మలబార్ గోల్డ్, డైమండ్స్ సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా క్రయవిక్రయాలు జరగాలని ఎంఎల్‌ఏ బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. గురువారం పట్టణంలో మలబార్ గోల్డ్, డైమండ్స్ షోరూంను ఆయన తన సతీమణి బత్తుల మాధవితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మిర్యాలగూడ ప్రజలు వ్యయ ప్రయాసలకోర్చి నగరాలకు వెళ్లి ఆభరణలను కొనుగోలు చేసే అవకాశం లేకుండా పట్టణంలోనే ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. తెలంగాణలో 21షోరూమ్‌ను మలబార్ గ్రూప్ చైర్మన్ ఎండి.అహ్మద్ అన్నారు. ప్రపంచస్థాయి షాపింగ్ అత్యద్భుత ఆభరణాల సేకరణ, ప్రపంచస్థాయి అనుభూతిని అందిస్తున్నామన్నారు. అత్యుత్తమ డిజైన్లతో, హస్తకళా ప్రావీణ్యంతో తయారు చేసిన ఆభరణాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

## శ్రీకాంత్ మృతి బాధాకరం

ప్రజాపక్షం/దేవరకొండ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య చింతపల్లి మండల అధ్యక్షుడు వట్టికోట శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం అని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలూనాయక్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డిలు అన్నారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో శ్రీకాంత్ మృతదేహాన్ని వారు పరిశీలించారు. శ్రీకాంత్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వానికి సహకరిస్తూనే సమస్యలను పరిష్కరించుకోవాలి

ప్రజాపక్షం/చౌటుప్పల్ : రిటైర్డ్ ఉపాధ్యాయులు, పెన్షనర్లు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. చౌటుప్పల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.విశ్రాంత ఉద్యోగులందరూ ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతూ తెలపాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో 13జిల్లాల్లో స్పౌస్ బదిలీలు కూడ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.ఉపాధ్యాయ పదోన్నతులు,బదిలీలు చేస్తే ఖాళీల కొరత తీరుతుందని అన్నారు. పిఆర్‌సి 50శాతం ఇవ్వడానికి కూడ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సిఎం



చెప్పినట్లు తెలిపారు. తెలంగాణలో 14 ఎంపి సీట్లు కాంగ్రెస్ గెలిస్తే కేంద్రం నుండి నిధులు రాబట్టడానికి అవకాశం ఉంటుందని అన్నారు.భువనగిరిలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి,నల్లగొండలో రఘువీర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కానుగుల వెంకటయ్య, రవీందర్, బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ మునిసిపాలిటీ అధ్యక్షులు నర్సింహ్మా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డినే గెలిపించండి



ప్రజాపక్షం/ చౌటుప్పల్ : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపిగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డినే గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి కోరారు. చౌటుప్పల్ మునిసిపాలిటీలో సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని అన్నారు. కార్పోరేట్ శక్తులకు అప్పగించి దేశ సంపదను దోచుకుంటుందని విమర్శించారు. దేశంలోని రైతాంగానికి ఇచ్చిన హామీలను బిజెపి విస్మరించిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను అప్పుల పాలు చేసిన ఘనత నరేంద్రమోడీ కే దక్కిందని ఏద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమితోనే సాధ్యమని అన్నారు. భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థికి సిపిఐ మద్దతూ తెలుపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మునిసిపాలిటీ కార్యదర్శి పగిళ్ళ మోహన్‌రెడ్డి, నాయకులు ఎస్‌ఎ. రహమాన్, కొందూరి వెంకటేశ్, బద్దుల సుధాకర్, రొండి నర్సింహ్మా, టంగుటూరి రాములు, మంకులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమారెడ్డి గెలుపు కోరుతూ ప్రచారం



ప్రజాపక్షం/మర్రిగూడ : భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చామల్ కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ కోరారు. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ ఖుదాబక్షపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోదీ ప్రభుత్వం దేశాన్ని లూటీ చేసే ప్రయత్నంలో బిజెపి 400 సీట్లు తెరమీదికి తీసుకొచ్చిందన్నారు. బిజెపి ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగానే 400 ఎంపి స్థానాలు అడుగుతున్నారని అన్నారు. మణిపూర్‌లో జరుగుతున్నటువంటి ఈ మారణ హోమానికి కారణం బిజెపి అని మళ్ళీ బిజెపి అధికారంలోకి వస్తే మణిపూర్‌లో జరుగుతున్నటువంటి సంఘటనలే దేశం మొత్తం మీద పునరావృతం కావచ్చన్నారు. బిజెపిని ఓడించి సిపిఐ బలపర్చిన కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పొట్ట యాదగిరి, సహాయ కార్యదర్శి మేతరి యాదయ్య, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పొట్ట అశోక్, సీనియర్ నాయకులు రాపోతు ముత్తయ్య, అయితగోని కృష్ణయ్య, సిరపంగి శ్రీనివాస్, బొమ్మరిల్లు హనుమంతు, బూడిద వినోద్ తదితరులు పాల్గొన్నారు.

* కొండూరులో



భువనగిరి లోక్ సభ పరిధిలోని మర్రిగూడ మండలం కొండూరులో సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్, సిపిఐ నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మర్రిగూడ మండల కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య,గ్రామ కార్యదర్శి ఈద మారయ్య,నాయకులు ఆకుల వెంకట్రామ్ పటేల్,వడ్డేమాన్ వెంకటయ్య,కాంగ్రెస్ నాయకులు రాకోందా అశోక్ రెడ్డి,జాల వెంకటయ్య,కొల్కులపల్లి జంగయ్య,ఊడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో ఇసుక, మద్యం, అవినీతి..




ప్రజాపక్షం/దేవరకొండ : బిఆర్ఎస్ పది ఏళ్ల పాలనలో ఇసుక, మద్యం అంతా అవినీతి మయం అని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వ్యాపారస్తులు, కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని చందాలు, వసూళ్ళు చేయడం లాంటి దుర్మార్గమైన పనులు చేశారని గుర్తు చేశారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి ని గెలుపుకై దేవరకొండ నియోజకవర్గం నుండి లక్షకు పైగా మెజార్టీ వచ్చే విధంగా వ్యాపారస్తులుకృషి చేయాలని అన్నారు. ఈసమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వెంకటేశ్వర్లు, వెంకటేష్‌గౌడ్, రేణుక, వ్యాపారస్తులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల సినియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు ఖాయం

ప్రజాపక్షం/దేవరకొండ : పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.



గురువారం మండలంలోని తూర్పుపల్లి గ్రామంలో పాత్లావత్ తండాలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేపిస్తాం అని అన్నారు. కేసీఆర్‌తోనే రాష్ట్ర ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉంటారని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నీటి సమస్య, కరెంట్ సమస్యలు మొదలయ్యాయని అన్నారు. ఇస్తామన్న హామీలను వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎన్నికల సమన్వయ కర్త రేగటి మల్లికార్జున్‌రెడ్డి, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, నరేందర్‌రావు, ప్రభాకర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, మహేష్, రేణుగౌడ్, గోపాల్, దస్స, లక్ష్మన్, కృష్ణ, వెంకటయ్య పాల్గొన్నారు.

## పార్టీలో చేరికలపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదు



ప్రజాపక్షం/మిర్యాలగూడ : నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్న విషయమై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా నియోజకవర్గ పరిధిలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరే విషయంలో ఆయన స్పందిస్తూ పార్టీ అభివృద్ధి ఆశించి పార్టీలో చేరిన వారిని తాము అన్నివేళలా ఆహ్వానిస్తామని అన్నారు.మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తోపాటు 11 మంది కౌన్సిలర్లు, 15 మంది వార్డు ఇన్‌చార్జిలు పార్టీలో చేరి పాత సభ్యత్వాలకు రాజీనామా చేయడంతోపాటు వారి అధికారిక పదవులకు కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి తమకు రాజీనామా పత్రాలను పంపారని, వీటిని తాము అధిష్ఠానానికి పంపుతామన్నారు. ఈ విషయంలో వారి నిర్ణయమే తుది నిర్ణయమన్నారు. పదవులను అనుభవిస్తున్న వారు చేసిన రాజీనామాలను అధిష్టానం ఆమోదిస్తుందన్నారు. సమావేశంలో పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, గాయం ఉపేందర్‌రెడ్డి, పగిడి రామలింగయ్య, చిరుమర్రి కృష్ణయ్య, ఎండి.మైబల్లి, కోట శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో రఘువీర్‌రెడ్డికి 40వేల ఓట్ల మెజారిటి ఖాయం

**ప్రజాపక్షం/సూర్యాపేట :** నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి సూర్యాపేట నియోజకవర్గంలో 40వేల ఓట్లు మెజార్టీ రావడం ఖాయమని మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలోని కాశీంపేట, దురాజ్‌పల్లి, శాంతినగర్, బలరాంతండ, జమ్మిగడ్డ, పిఎస్ఆర్ సెంటర్‌లో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, దాన్ని దృష్టిలో ఉంచుకోని ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తే రోజుకు వందలకొద్ది వారి బాధితులు వస్తున్నారని చెప్పారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అక్రమ సంపాదనకు అంతు లేదన్నారు. రెండు ఎకరాల ఆస్తి ఉన్న ఆయన వేల కోట్లు ఏలా సంపాదించారని ప్రశ్నించారు. సూర్యాపేట నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో తాను సాంకేతికంగా ఓడిపోయిన నైతిక విజయం తనదే అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇప్పటికే ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 5 లక్షల నుండి పదిలక్షలకు పెంపు, రూ. 500లకే గ్యాస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రూ. 2లక్షల రుణమాఫి చేస్తామన్నారు. అర్హులైన పేద మహిళలకు రూ. 2500 ప్రతినెల అందిస్తామన్నారు. పేదింటి ఆడ బిడ్డల పెళ్లిలకు లక్షల రూపాయలతో పాటు తులం బంగారం, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే



లక్ష్యంగా తాము ముందుకు సాగుతామన్నారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ అన్నెపర్తి జ్ఞానసుందర్, సీనియర్ నాయకులు గోదాల రంగారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్లు లక్ష్మీ మకట్‌లాల్ నాయక్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం

**ప్రజాపక్షం/నల్లగొండ :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం ఉంటుందని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని,రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని ,ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్ లు పంపించినట్లయితే చట్ట రీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకీయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వవద్దని కోరారు.

## పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి






**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ పార్లమెంటుకు ఈ నెల 13న జరుగుతున్న పోలింగ్ సందర్భంగా పోలీసులందరు ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పి చందనా దీప్తి అన్నారు. ఎన్నికల సందర్భంగా ఫ్రీ అండ్ ఫేర్ నిర్వహణే లక్ష్యంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కేంద్ర బలగాల అధికారులు, జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల వద్ద పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని 100 మీటర్ల లోపల ఎవ్వరినీ రానివ్వకూడదని ఓటు హక్కు వినియోగించుకోనే వారు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇతర హాని కలిగించే వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీలు చేయాలని సూచించారు. రూట్ మొబైల్ అధికారులు డిఆర్‌సి సెంటర్ నుండి ఈవిఎంలు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్ కు వెళ్ళే వరకు, పోలింగ్ అనంతరం తిరిగి డిఆర్‌సి సెంటర్ కు చేరేవరకు ఎట్టి పరిస్తితులల్లోనూ ఈవిఎం లను వదిలి వెళ్లరాదన్నారు.ఏదైనా సమస్య వస్తె వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు. సమావేశంలో ఐఆర్‌బిఎన్ కమాండెంట్ పెమ్ తుండిక్,అడిషనల్ ఎస్‌పి బి. రాములు నాయక్,అడిషనల్ ఎస్‌పి డిటీసీ రమేష్, యస్.బి డిఎస్‌పిలు రమేష్, కె శివ రామ్‌రెడ్డి, గిరిబాబు, రాజశేఖర్, లక్ష్మి నారాయణ, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.

## ఎంఎల్‌సిగా గెలిపిస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సమస్యలను వెలికితీసి ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రుల స్వతంత్ర అభ్యర్థి చంద్రక్రాంతి కుమార్ అన్నారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు చంద్రక్రాంతి కుమార్ గురువారం ఆయన నామినేషన్ పత్రాలను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ములుగు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజల సమస్యలు, నిరుద్యోగుల సమస్యలు అభివృద్ధి పేరుతో ఓట్లను దండుకొని మోసం చేస్తున్నారని ఆరోపించారు. పట్టభద్రులు, మేధావులంతా రాజకీయ పార్టీలు అభ్యర్థులు చెప్పే మాటలకు మోసపోకుండా ప్రశ్నించే గొంతుకను గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే శాసన మండలిలో ప్రధానంగా జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులతో పాటు నిరుద్యోగ, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ రెడ్డి, రాకేష్ రెడ్డి, యాకుబ్ నాయక్ ,ప్రేమ్ పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి



**ప్రజాపక్షం/మునగాల :** బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోదాడ బిఆర్ఎస్ ఎన్నికల ఇన్‌ఛార్జి కటికం సత్తయ్యగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంతో పాటు కలకోవ, బరాఖత్‌గూడెం, రేపాల, కృష్ణానగర్, తాడ్వాయి, ముకుందాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కృష్ణారెడ్డిని పార్లమెంట్‌కు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, తొగరు రమేష్, కందిబండ సత్యనారాయణ, నాగిరెడ్డి, తొగరు సీతరాములు, ఇంద్రశేఖర్‌రెడ్డి, ఉప్పుల ఇంద్రారెడ్డి, వేనేపల్లి రమేష్‌బాబు, బొంతు మోహన్‌రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### బరాఖత్‌గూడెంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎన్నికల ఇన్‌ఛార్జి కటికం సత్తయ్యగౌడ్ అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. బిఆర్ఎస్ మండల నాయకులు ఉప్పుల ఇంద్రారెడ్డి ప్రమీల దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి వారితో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వేనేపల్లి రమేష్‌బాబు, బొంతు మోహన్‌రావు, దొంతిరెడ్డి రామనర్సిరెడ్డి, ఎస్‌కె రంజాన్, మొలుగూరి నాగరాజు, సురేష్‌నాయక్, మాలునాయక్, పవన్, చల్లా గంగయ్య, చల్లా వెంకటయ్య, రామారావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, సిపిఐ నాయకుల విస్తృతంగా ఇంటింటి ప్రచారం

**ప్రజాపక్షం/మఠంపల్లి :** సిపిఐ బలపర్చిన నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ గురువారం మండలంలోని వర్ధాపురం గ్రామంలో కాంగ్రెస్, సిపిఐ పార్టీల నాయకులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు,సిపిఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్యలు మాట్లాడుతూ రఘువీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కాంగ్రెస్,సిపిఐ నాయకులు శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించడం ద్వారా నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగు తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమఫలాలు అందుతాయన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు.కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి



రావడం ఖాయమన్నారు. కాగా కొంత మంది బిఆర్ఎస్ కార్యకర్తలు పల్లె ఇజ్రాయెల్, గుండు సైదులు, కోలా సత్యనారాయణలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు బచ్చలకూరి రజితసామెల్, మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు విశ్వనాధుల శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి అమరరాపు పున్నయ్య, వల్లపుదాసు లింగయ్య, వల్లపుదాసు సాయిలు, రామ్మూర్తి, చిన్న సైదులు,స్వామి, అనంతరాములు, రామాంజి, అమరారపు వెంకటయ్య,సైదులు, రామయ్య పాల్గొన్నారు.

## పోలింగ్ 48 గంటల ముందు ఎన్నికల నిబంధనలు అమలు

### జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే



**ప్రజాపక్షం/సూర్యాపేట :** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు 48 గంటల ముందు నిబంధనలు అమలు చేస్తామని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే తెలిపారు. స్థానికేతరులు, ఓర్లు కాని వారు గ్రామాల్లో, పట్టణాలను విడిచి వెళ్లాలని కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలంయలో అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావుతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు సమిస్తున్నందున రానున్న 72 గంటలు ఎన్నికల నియమావళి పకడ్బందిగా అమలు చేస్తామన్నారు. ఈనెల 11 తేదీ నుండి 13తేదీ వరకు ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా 48 గంటల నిబంధన పటిష్టంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో హోటల్, లాడ్జీల్లో కొత్త వ్యక్తులకు అక్కడి నుండి వెళ్లిపోవాలని కోరారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని సభలు, సమావేశాలు, ర్యాలీలకు అనుమతి లేదని, ఐదు మంది కంటే ఎక్కువగా గుంపులుగా చేరవద్దన్నారు. ఇంటింటి ప్రచారం కూడా చేయవద్దన్నారు. ఎక్సైజ్ శాఖ నిబంధన ప్రకారం మద్యం దుకాణాలను సైతం మూసివేస్తామన్నారు. జిల్లా అంతటా పటిష్టమైన నిఘా ఉంటుందని ఎవరు గోడవలు పడోద్దని, వాట్సాప్, ఫేస్ బుక్, ఇంటర్నేషనల్ సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేయవద్దన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైన ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీంలు విధుల్లో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్నందున అంతర్ రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్టుల్లో తనిఖీలు పకడ్బందిగా చేస్తున్నట్లు తెలిపారు.

## ఒకరిద్దరు పార్టీ మారితే వచ్చే నష్టం ఏమి లేదు

**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్) :** తమ స్వలాభం కోసం ఒకరిద్దరు పార్టీ మారితే వచ్చే నష్టం ఏమి లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. పెన్‌పహాడ్ మండలంలో ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన ముఖ్య కార్యకర్తలతో సమావేశం అయ్యారు. పోలింగ్ రోజున అనుసరించాల్సిన వ్యూహాలపై వారికి దిశనిర్ధేశం చేశారు. ఇటీవల పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరడంపై ఆయన స్పందిస్తూ వలస పక్షులు వస్తుంటాయి.. పోతుంటాయని చెప్పారు. బిఆర్ఎస్‌కు కార్యకర్తలే బలమని చెప్పారు. భవిష్యత్ అంత బిఆర్ఎస్ పార్టీదేనని చెప్పారు. 13న జరిగే ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

**ప్రజాపక్షం/గుండాల :** జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలందరూ సహకరించాలని స్థానిక ఎస్ఐ యాకన్న ప్రజలకు సూచించారు. గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పోలీసు సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార కార్యక్రమంలో అపశృతి

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో అపశృతి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు బాణాసంచా కాల్చడంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరగడంతో వంగాల అనిత అనే మహిళకు నడుము విరడం,

చిన్నారి గిరి కత్తుల సాత్వికకు కాలు విరగడం తో పాటు విలేకరి కంట్లో బాణా సంచా పడడంతో తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.